బైరెడ్డిపల్లెలో వైద్యసిబ్బంది వేడుకలు



పుంగనూరులో మహిళలకు సన్మానం



కుప్పంలో మహిళలకు సన్మానం



కుప్పంలో చెక్కు పంపిణీ



మహిళా నీకు వందనం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పలమనేరు, పుంగనూరు, కుప్పం నియోజకవర్గాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో కోలాహలంగా జరుపుకున్నారు. వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను ఈ సందర్భంగా సన్మానించారు. మహిళలకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. మహిళలు ఒకరికొకరు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

- ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- ఉత్తమ సేవలందించిన మహిళలకు పురస్కారాలు



పలమనేరులో సన్మానం అందుకున్న మహిళలతో నిర్వాహకులు

పలమనేరు: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో శనివారం జరిగిన మహిళా దినోత్సవానికి పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి హాజరయ్యారు. పట్టణంలో ఎన్ఏటీఎస్(నేషనల్ అప్రెంటీస్‌షిప్ ట్రైనింగ్ స్కీం)కు ఎంపికైన విద్యార్థులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ప్రేరణ సఖీ కార్యక్రమంలో అత్యధిక టర్నోవర్‌తో వ్యాపారం చేసిన టిర్రకోట ఎస్‌హెచ్‌జీ సభ్యులు అరుణ, గౌరమ్మలకు రూ.లక్ష ప్రోత్సాహకాన్ని వారి ఖాతాల్లోకి అందజేశారు. ఈ కామర్స్ ద్వారా స్థానిక మెప్మా మహిళలు విక్రయిస్తున్న జూట్‌బ్యాగులు, మట్టినీటి బాటిళ్లను పరిశీలించి మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని 75 మహిళా సంఘాలకు రూ.10.58కోట్ల మెగా చెక్‌కు అందజేశారు. కమిషనర్ రమణారెడ్డి, మెప్మా సీఎంఎం బాబా, కౌన్సిలర్లు కిరణ్, సునీత, కుమార్, నాయకులు బాలాజీ, ఆర్‌బీసీ కుట్టి, గిరిబాబు, నాగరాజు, చాంద్‌బాషా, ఖాజా పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక కళామందిరంలో తెలుగు సాహిత్య సమితి, డాట్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం సమాజాభివృద్ధి-మహిళలు అనే అంశంపై సదస్సును నిర్వహించారు. అనంతరం వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన సింధు, లత, క్రిష్ణవేణి, రామలక్ష్మి, నాగేశ్వరి, కళ, శాంతమ్మ, మంజుల, గజలక్ష్మి, చిట్టెమ్మ, ప్రవీణ, ప్రియాంక, హిమబిందు, కవిత, సరస్వతి, జయలక్ష్మి, లక్ష్మి, నిర్మల, హేమలత, అరుణ, జ్యోతి, సరస్వతి, మల్లీశ్వరి, మంగేశ్వరి, నిర్మలకుమారి, ఉమకు ఉత్తమ మహిళా పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. ఏరియా ఆస్పత్రి సూపరింటెంటెంట్ మమతారాణి, తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసీనాథంనాయుడు, డాట్స్ నిర్వాహకులు ధనుంజయ రామక్రిష్ణప్ప, ఎంఈఓ బాలసుందరం, జనార్దన్, జేఎస్ఆర్ మూర్తి, మోహిద్దీన్, చంద్రశేఖరయ్య, మాధవి పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: స్థానిక పీహెచ్‌సీలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వైద్యాధికారి విజయ్‌చంద్ర, వైద్యాధికారిణి శాలిని, హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: మండల పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం పురస్కరించుకుని బాలికలతో ర్యాలీ నిర్వహించారు. సీఐ సోమశేఖర్, పోలీసులు పాల్గొన్నారు. అదేవిధంగా వి.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ లక్ష్మిని వి.కోట పంచాయతీ ఈఓ శివశంకర్ ఆధ్వర్యంలో స్థానిక వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, మమత, రాజా, శశికళ పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు: పట్టణంలోని రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ డైరెక్టర్ చంద్రమోహన్‌రెడ్డి, తేజ చిల్డ్రన్స్ స్పెషాలిటీ ఆస్పత్రి అధినేత డాక్టర్ తేజారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలువురు మహిళలను సన్మానించారు. కృష్ణారెడ్డి శ్రీచైతన్య పాఠశాలలో ప్రిన్సిపల్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం, హిందూ సత్యధర్మ దివ్యజ్ఞాన సంస్థ ప్రతినిధులు బాలసుబ్రమణ్యం, వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే పట్టణంలోని సంకల్ప సొసైటీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో పలువురు మహిళలను సన్మానించారు. బీఆర్ఎస్ సంఘం నేత కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

సదుంలో..

సదుం: జోగివారిపల్లెలో ఏపీ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సంఘం మండల కార్యదర్శి చంద్రమ్మ, మంగమ్మ, చంద్రమ్మ, భాగ్యమ్మ, సుజాత, కృష్ణమ్మ పాల్గొన్నారు.

కల్లూరులో..

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యలో వీఆర్ఆర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు బహుమతులు ప్రదానం చేశారు. లయన్స్ క్లబ్ క్రీడా విభాగం అధ్యక్షుడు లయన్ మహ్మదాలి, శశికళ, మహేశ్వరి, నసీబ్, లక్ష్మీకళ పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: స్థానిక కస్తూర్బా గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ సుబ్బారెడ్డి, కేజీబీవీ ఎస్ఓ సుజాత, మహిళా పోలీసులు రేష్మా, విమల, సుమీయా కౌసర్, ప్రశాంతి, టీచర్లు పాల్గొన్నారు.

కుప్పంలో..

కుప్పం: ఎన్టీఆర్ స్పోర్ట్స్ స్టేడియంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను కడా ఆధ్వర్యంలో కడా పీడీ వికాస్ మర్మత్ సన్మానించారు. అనంతరం మెప్మా ద్వారా మున్సిపల్ పరిధిలోని 1,500 మహిళా గ్రూపులకు రూ.15.42 కోట్ల మెగా చెక్కును మహిళలకు అందజేశారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, నేతలు గౌనివారి శ్రీనివాసులు, సీఎస్ఎల్ బిల్ గేటిడ్ రీతు, రాజ్‌కుమార్, సత్యేంద్రశేఖర్, వెంకటేష్ పాల్గొన్నారు.

కుప్పంరూరల్: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీసీఎన్ కళాశాలలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళా దినోత్సవం గురించి వక్తలు వివరించారు. బీసీ ఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ నాగరాజు, డా.మోహనరూప, వైస్ చైర్మన్ డా. సునీల్‌రాజ్, ప్రిన్సిపల్ సుధాకర్‌బాబు, అధ్యాపకులు, పీఆర్వో ప్రవీణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.



వి.కోటలో ర్యాలీ



పలమనేరులో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే



సదుంలో ర్యాలీ



కల్లూరులో బహుమతులు అందుకున్న మహిళా టీచర్లు



రొంపిచెర్ల కేజీబీవీలో ర్యాలీ

క్లుప్తంగా

ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



సరస్వతి పూజలో విద్యార్థులు

రొంపిచెర్ల: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పెద్దమల్లెల ఉన్నత పాఠశాల హెచ్ఎం సురేష్ అన్నారు. శనివారం పెద్దమల్లెల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులు సరస్వతీ పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ జీవితంలో పదవ తరగతి ఒక మలుపు లాంటిదన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. టీచర్లు రమణారెడ్డి, రెడ్డి రమేష్, వెంకటేశ్వర్లు, అమర నాయక్, రామకృష్ణ పాల్గొన్నారు.

140 మందికి వైద్య పరీక్షలు




వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ శరణ్య

బైరెడ్డిపల్లె: బైరెడ్డిపల్లె రాయల్ మహల్‌లో కుప్పం ఎస్ఆర్ సూపర్ స్పెషాలిటీ క్లినిక్, శరణ్య న్యూరో కేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 140 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి శరణ్య, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

నీలగిరి తోటలో మంటలు

పుంగనూరు: మండలంలోని బైనపల్లికి చెందిన చంద్రశేఖర్‌రెడ్డికి చెందిన నీలగిరితోటతో శనివారం అగ్నిప్రమాదం సంభవించింది. విషయం తెలిసిన వెంటనే ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు ఆధ్వర్యంలో సిబ్బంది వెళ్లి మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో రూ.25 వేలు నష్టం వాటిల్లినట్లు బాధిత వ్యక్తి తెలిపారు.

సూర్యప్రభపై నల్లగుండ్రాయస్వామి



సూర్యప్రభ వాహనంపై ఊరేగుతున్న స్వామి, అమ్మవారు

బైరెడ్డిపల్లె: మండలంలోని కడపనత్తంలోని శ్రీ నల్లగుండ్రాయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామి వారు సూర్యప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వివిధ పుష్పాలతో అలంకరించిన సూర్యప్రభ వాహనంపై పద్మావతీ సమేత శ్రీ నల్లగుండ్రాయస్వామి ఉత్సవమూర్తులను కొలువుదీర్చి గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు కర్పూర హారతులు పట్టి స్వామి వారిని దర్శించుకున్నారు.

పలమనేరు విద్యార్థిని ప్రతిభ



పీడీ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న ఇఫాత్ ఫాతిమా

పలమనేరు: జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల్లో పట్టణంలోని ఎంపీపీఎస్ నార్త్ స్కూల్ మూడో తరగతి విద్యార్థిని ఇఫాత్ ఫాతిమా మొదటి స్థానాన్ని పొందింది. వై డూ యు లైక్ సైన్స్ అనే అంశంపై బహుమతి సాధించి జిల్లా సమగ్ర శిక్ష పథక సంచాలకులు వెంకటరమణ నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. బాలికను స్థానిక ఎంఈఓ బాలసుందరం, హెచ్ఎం ఇందిర శనివారం అభినందించారు.

డ్రిప్ పరికరాల పంపిణీ



రైతులకు పవర్ టిల్లర్లను అందిస్తున్న ఎమ్మెల్యే

పలమనేరు: ఏపీ మైక్రో ఇరిగేషన్, హార్టికల్చర్ శాఖల ద్వారా రైతులు డ్రిప్ పరికరాలు, సబ్సిడీతో వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద శనివారం జరిగింది. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి హాజరై నియోజకవర్గంలోని 82మంది రైతులకు రూ.కోటి విలువజేసే డ్రిప్ పరికరాలను పంపిణీ చేశారు. పవర్ టిల్లర్లను, మామిడి కవర్లను 50శాతం రాయితీతో రైతులకు అందజేశారు. హార్టికల్చర్ సైంటిస్టులు పూర్ణదత్తారెడ్డి, పీరూసాహెబ్, జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి, ఏపీఎంఐసీ పీఓ బాలసుబ్రమణ్యం, ఏడీ కోటేశ్వరావు పాల్గొన్నారు.

నూతన వరుడికి పెద్దిరెడ్డి ఆశీర్వాదం



నూతన వరుడిని ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

రొంపిచెర్ల: నూతన వరుడిని పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి శనివారం సాయంత్రం ఆశీర్వదించారు. రొంపిచెర్ల మండలం మోటుమల్లెల గ్రామం ఎగువపాళ్యెంకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత పెద్ద వెంకటరమణనాయుడు కుమారుడు ధనశేఖర్‌నాయుడుకు బంగారుపాళ్యెం మండలం వేపనపల్లెకు చెందిన మొగిలప్పనాయుడు కుమార్తె ధరణికి ఎగువపాళ్యెంలో వివాహ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నూతన వరుడిని ఈసందర్భంగా ఆశీర్వదించారు. మహిళలు ఎమ్మెల్యేకు హారతులతో స్వాగతం పలికారు.

12న ఫీజుపోరును విజయవంతం చేద్దాం

పలమనేరు : విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం ఆటలాడుతోందని , ఫీజు రీయంబర్స్‌మెంట్, వసతి దీవెన అందక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆరోపించారు. ఈనెల 12న చిత్తూరు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే పోరుబాట పోస్టర్లను నియోజకవర్గ నాయకులు, విద్యార్థి విభాగం నేతలతో కలసి శనివారం ఆవిష్కరించారు. ఇప్పటి దాకా కూటమి ఇచ్చిన హామీ మేరకు ఫీజు రీయంబర్స్‌మెంట్, వసతి దీవెనలకు సంబంధించి రూ.3,900 కోట్లు ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రైవేటు కళాశాలలో ఫీజులు చెల్లించనందున పేద విద్యార్థులకు ఉన్నత చదువులు భారంగా మారాయన్నారు. విద్యార్థుల పక్షాన వైఎస్సార్‌సీపీ ఈ పోరుబాటను చేపడుతోందని దీన్ని విజయవంతం చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. నాయకులు మురళీకృష్ణ, బాలాజీ నాయుడు, రహీంఖాన్, ప్రహ్లాద, దయానందగౌడ, యూత్ నేతలు సుబ్బు, నరేష్, షరీఫ్, కిశోర్, బాబా, శీను, హేమంత్ పాల్గొన్నారు.



ఫీజుపోరు పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ

ఈరోజు

నేడు విద్యుత్‌కు అంతరాయం

శాంతిపురం: మండల కేంద్రంలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా నేడు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రెస్కో డీఈ హిమ్మత్‌సాగర్ తెలిపారు. ఆదివారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు మరమ్మతు పనులు సాగుతాయన్నారు. ఆ సమయంలో శాంతిపురం, రామకుప్పం, వి.కోట మండలాల్లోని మొత్తం 22 సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని చెప్పారు. అంతరాయాన్ని గమనించి వినియోగదారులు సహకరించాలని కోరారు.

సింహవాహనం

పుంగనూరు: పట్టణంలోని కోనేటి వద్ద వెలసిన కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు ఆదివారం ఉదయం శ్రీవారిని సింహవాహనంపై ఊరేగించనున్నారు. అలాగే రాత్రి ముత్యపు పందిరి వాహనంపై స్వామివారిని పురవీధుల్లో తీసుకెళ్లనున్నట్లు ఆలయ ఇన్‌స్పెక్టర్ మునీంద్రబాబు తెలిపారు.

కనులపండువగా బ్రహ్మోత్సవాలు

పుంగనూరు: పట్టణంలోని కోనేటి వద్ద వెలసిన కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. భక్తులకు సర్వదర్శనం ఏర్పాటు చేసి, రాత్రి చిన్నశేష వాహనం, హంసవాహనంపై శ్రీవారిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తుల గోవిందనామస్మరణతో, కీర్తనలతో భజనలు చేశారు.

కూటమిపై వ్యతిరేకత మొదలైంది

–పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ



నేతలతో మాట్లాడుతున్న వెంకటేగౌడ

పలమనేరు: ఎన్నికల హామీలను నెరవేర్చకుండా వైఎస్సార్‌సీపీ శ్రేణులపై కూటమి నేతలు తప్పుడు కేసులను పెడుతూ ప్రజలకిచ్చిన హామీలను పట్టించుకోలేదనే విషయం ప్రజలు గమనిస్తున్నారని కూటమిపై వ్యతిరేకత మొదలైందని పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ తెలిపారు. ఆమేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో షరతులతో కూడిన బెయిల్‌పై శనివారం ఆయన సంతకం చేశారు. అనంతరం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నేతలతో మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రజల కిచ్చిన హామీలను పట్టించుకోకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న కూటమి ప్రభుత్వం త్వరలోనే జనాగ్రహానికి కొట్టుకుపోవడం తథ్యమన్నారు. చంద్రబాబు తమి కిచ్చిన హామీలను నెరవేర్చడంటూ జనం ఇప్పటికే అర్థం చేసుకొని సమయం కోసం వేసి చూస్తున్నారని, అసలు కూటమికి ఎందుకు ఓటేశామా అని జనం బాధపడుతున్నారన్నారు. నేతలు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మీ సంతోషం కోసమే లోక్‌అదాలత్

- 208 కేసులు పరిష్కారం
- రూ.58.55 లక్షల పరిహారం పంపిణీ
- సీనియర్ సివిల్ జడ్జి ఆరీఫా షేక్



లోక్‌అదాలత్ నిర్వహిస్తున్న జడ్జిలు ఆరీఫా షేక్, కృష్ణవంశి

పుంగనూరు: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు సమస్యలతో సతమతం కాకుండా ఒకరినొకరు స్నేహపూర్వక వాతావరణంలో సంతోషంగా ఉండాలనే లోక్‌అదాలత్‌లను ఏర్పాటు చేసి, కేసులు పరిష్కరిస్తున్నామని సీనియర్ సివిల్ జడ్జి ఆరీఫాషేక్ తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కృష్ణవంశి, న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు ఆకుల చెన్నకేశవులతో కలిసి జాతీయ లోక్‌అదాలత్‌ను ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా సివిల్ కేసులు 20, క్రిమినల్ 188 కేసులను పరిష్కరించారు. ఇందుకుగాను రూ.58.55 లక్షల పరిహారాన్ని పంపిణీ చేయించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్‌అదాలత్‌లను ఏర్పాటు చేసి, కేసులను పరిష్కరిస్తున్నామన్నారు. వివాదాలతో, పట్టింపులతో కేసుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి చెక్‌పెట్టి, పెండింగ్ కేసులను తగ్గించేందుకు లోక్‌అదాలత్‌ను వేదికగా మార్చారని చెప్పారు. లోక్‌అదాలత్‌లో జరిగే తీర్పులపై అప్పీలు ఉండదని స్పష్టం చేశారు. అడిషినల్ పీపీ ఎంఎస్.హరినాథరెడ్డి, న్యాయవాదులు విజయ్‌కుమార్, ఆనంద్‌కుమార్, ప్రశాంతి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారంలో లోక్‌అదాలత్ కీలకం

–సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ



మాట్లాడుతున్న జడ్జి ఆదినారాయణ

పలమనేరు: కేసుల పరిష్కారంలో జాతీయలోక్ అదాలత్ కీలకమని పలమనేరు సీనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ సూచించారు. ఆమేరకు స్థానిక కోర్టు వద్ద శనివారం జరిగిన లోక్‌అదాలత్‌లో రూ.70.79లక్షల రికవరీ విలువజేసే 428 కేసులు రాజీ అయ్యాయి. ఇందులో సివిల్12, క్రిమినల్ 393, బ్యాంకులకు సంబంధించిన కేసులు 23 ఉన్నాయి. ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం రోజున కేసులు రాజీ చేసే కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందన్నారు. వారికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. జూనియర్ సివిల్ జడ్జి లిఖిత, చిత్తూరు సివిల్ జడ్జి ఉమాదేవి, బార్ అసోషియేషన్ అధ్యక్షుడు లక్ష్మీపతి, పలువురు న్యాయవాదులు, పలు శాఖల అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.